

## సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న మంత్రి నారా లోకేష్



# మనం



# విశాఖపట్నం

అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

శుక్రవారం | 27 | సెప్టెంబర్ | 2024 పేజీలు: 8

## ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, రత్నాకర్

అనకాపల్లి, సెప్టెంబర్ 26 (మనం ప్రతినిధి):-విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి దాడి రత్నాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హుదూద్ తుఫాన్ తర్వాత అత్యంత భయంకరమైన వర్షాలు విజయవాడలో వచ్చినప్పుడు అమోఘమైన సేవలను అందించి ప్రజలను కాపాడారని ముఖ్యమంత్రి అపూర్వమైన కృషిని దాడి వీరభద్రరావు అభినందించారు. ప్రకృతి విపత్తు సంభవించినప్పుడు రాత్రి పగలు తేడా లేకుండా ప్రజల కొరకు కష్టపడిన నారా చంద్రబాబు నాయుడు ని ప్రజలు మరొకసారి ప్రగాఢంగా నమ్మారు. నష్టపోయినవారికి నష్ట పరిహారం తక్షణం చెల్లించేలా చర్యలు తీసుకున్నందుకు రాష్ట్ర ప్రజల తరఫున దాడి వీరభద్రరావు కృతజ్ఞతలు తెలిపారు.

# వారెవ్వా 'వరాహ' విద్యుత్ చౌర్యం!

కరెంటు దోచేశారు.. జరిమానా కట్టారా?

సహకరిస్తున్నది అధికారుల లేక సిబ్బందా?



విశాఖపట్నం/ పెందుర్తి, సెప్టెంబర్ 26 మనం న్యూస్ : సామాన్యుడు వెయ్యి రూపాయలు కరెంట్ బిల్ కట్టలేకపోతే డిఫాల్ట్ లిస్టులో పెట్టి స్తంభంపై కనెక్షన్లు లాగేస్తారు. ఫీజులు పీకేస్తారు. కనీస ఆలస్యం జరిగినా విద్యుత్ శాఖ అధికారులు నానాయాగీ చేస్తారు. విద్యుత్ సరఫరాను నిలిపివేస్తారు. కానీ బడాబాబులకు ఇలాంటి నిబంధనలు వర్తించడం లేదు. పెందుర్తి మండలం పరిధిలో ఉన్న నరవ గ్రామంలో కొనసాగుతున్న ఓ ఇంజనీరింగ్ కళాశాల అది. వరాహ లక్ష్మీ నరశింహస్వామి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆ కళాశాల కార్యకలాపాలు సాగిస్తోంది. విశాలమైన ప్రాంగణంలో కళాశాల, అందుకు అనుబంధంగా హాస్టళ్లను నిర్వహిస్తున్నారు. ఈ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఓ కొత్త విషయం తెలియాల్సి ఉంది. 2020 జూన్ 20న ఈ కళాశాల ప్రాంగణానికి 118వ సామర్థ్యం కలిగిన విద్యుత్ కనెక్షన్ను ఏపీ ఈపీడీసీఎల్ సమకూర్చింది. అయితే విద్యార్థుల నుంచి లక్షలాది రూపాయలు ఫీజుల రూపంలో వసూలు చేసే కళాశాల యాజమాన్యానికి విద్యుత్ బిల్లు చెల్లించడంపై ఆసక్తి లేకుండా పోయింది. దాంతో సకాలంలో ఎందుకు బిల్లులు కట్టడం లేదంటూ ఈపీడీసీఎల్ అధికారులు 2022 సెప్టెంబరు మూడున సదరు కళాశాల యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ కాలేజి మేనేజిమెంట్

..మిగతా 2లో

## అందరి సహకారం భాగస్వామ్యంతోనే పరిశ్రమలలో ప్రమాదాల నివారణ సాధ్యం

హై లెవెల్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి వసుధా మిశ్రా ఐఏఎస్ (రిటైర్డ్)



4

## జీవీఎంసీ సర్వసభ్య సమావేశంలో 81 అంశాలు ఆమోదం

### నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి



విశాఖపట్నం సెప్టెంబర్ 26 మనం న్యూస్: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ సర్వసభ్య (సాధారణ) సమావేశంలో 81 అంశాలు ఆమోదం పొందాయని, 1 అంశం వాయిదా వేయగా 1 అంశాన్ని తిరస్కరించడమైనదని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం జీవీఎంసీ సర్వసభ్య (సాధారణ) సమావేశం కొనసాగింపు చర్యల్లో భాగంగా జీవీఎంసీ కౌన్సిల్ సమావేశ మందిరంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జీవీఎంసీ సర్వసభ్య (సాదారణ) సమావేశంలో అజెండాలో 48 అంశాలు, అనుబంధ అజెండాలో 27 అంశాలు, టేబుల్ అజెండాలో

..మిగతా 2లో



## జీవీఎంసీ సర్వసభ్య సమావేశంలో

# 81 అంశాలు ఆమోదం

మొదటి పేజీ తరువాయి...

8 అంశాలు కలిపి మొత్తంగా 83 అంశాలను పొందుపరచగా అందు సభ్యులు చర్చించి 81 అంశాలను ఆమోదించదమైనదని, 1 అంశాన్ని వాయిదా వేయగా 1 అంశాన్ని తిరస్కరించడం అయినదని మేయర్ తెలిపారు.

25-09-2024 వ తేదీన అనగా బుధవారం జరిగిన జీవీఎంసీ సర్వసభ్య సమావేశంలో జీరో అవర్ లో అందరు కౌన్సిల్ సభ్యులు వారి వారి వార్డుల్లో సమస్యలను కౌన్సిలకు తెలియపరిచారన్నారు. కౌన్సిల్ సభ్యులు వారి వార్డుల్లో తెలియపరచిన సమస్యలకు సంబంధించిన అంశాలను పరిగణన లోనికి తీసుకొని పరిష్కార దిశగా కార్యాచరణను చేపట్టాలని, అలాగే సభ్యులు అజెండాలలో పలు అంశాలను ఆమోదిస్తూ వాటిలో కొన్నిటిపై కోరిన వివరాలపై కూడా సభ్యులకు సమాచారాన్ని అందించే ఏర్పాట్లను చేయాలని కమీషనర్ కు ఆదేశించడమైనదని మేయరు తెలిపారు.

# గత గవర్నమెంట్ లో మంజూరు అయిన ఇళ్లను వెంటనే పూర్తి చేయాలి



ఎటపాక: మనం న్యూస్:అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల ఎంపీడీఓ కార్యాలయం నందు మండల స్పెషల్ అధికారి మురళి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి అవస యోజన గ్రామీన్ 2021-22 సీమ్ మరియు పాత సెంటర్ గర్నమెంట్ సీమ్ నందు మంజు అయన ఇల్లులను 2025 మార్చ్ 31వ తేదీ లోపు పూర్తి చేయాలి అని మరియు “మన ఇల్ల - మన గౌరవం”అనే కార్యక్రమం ద్వారా పంచాయతీ లెవెల్ లో నిర్వహించవలసిందిగా మండల సెక్రటరీలకు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం నందు మండల స్పెషల్ ఆఫీసర్ జి . మురళీ(ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టీ డబ్ల్యూ ) వివరించడం జరిగినది.ఈ స్కీం నందు మంజూరైన ఇల్లులకు 2025 మార్చి 31 వ తేదీ వరకు మాత్రమే గవర్నమెంట్ నుంచి బిల్లులు వస్తాయని స్పష్టంగా వివరించడం జరిగింది.ఈ అవకాశాన్ని హౌసింగ్ లబ్ధిదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు స్పెషలాఫీసర్ చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమాలకు ఏ ఈ హౌసింగ్ మరియు ఏపీవో,మండల పంచాయతీ సెక్రెటరీలు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు హాజరు కావడం జరిగినది.

# వారెవ్వా ‘వరాహ’ విద్యుత్ చౌర్యం!

మొదటి పేజీ తరువాయి...



నుంచి స్పందన లేకపోవడంతో, రూ.6,68,386 విద్యుత్ బిల్లులు చెల్లించని కారణంగా కనెక్షన్ తొలగించారు. 2023 జనవరి ఏడున ట్రస్టో ఒప్పందాన్ని రద్దు చేశారు. బకాయిలతో కలిపి మొత్తం రూ.10.26 లక్షలు చెల్లిస్తేనే విద్యుత్ కనెక్షన్ పునరుద్ధరణ సాధ్యపడుతుందని తేల్చి చెప్పారు. ఈ పరిణామంతో మేలుకున్న కళాశాల యాజమాన్యం ఏప్రిల్ నెలలో రూ.9.47 లక్షలు చెల్లించింది. అనధికారికంగా విద్యుత్ వాడకం కళాశాలకు నోటీసులు జారీ అధికారికంగా కరెంట్ కనెక్షన్ లేకపోయినా, అనధికారికంగా విద్యుత్ వాడేశారు. ఈ విధంగా 2022 సెప్టెంబర్ నుంచి ఏకంగా 1,82,428 యూనిట్ల మేర విద్యుత్ చౌర్యం జరిగినట్లు ఈపీడీసీఎల్ అధికారులు గుర్తించారు. ఇలా వాడేసిన విద్యుత్ విలువను రూ.53,42,489గా లెక్క కట్టారు. దీనిపై మరోసారి కళాశాలకు నోటీసులు జారీ చేశారు. దీనిపై సదరు ట్రస్ట్ చైర్మన్ సత్యనారాయణను వివరణ కోరగా, తమవైపు నుంచి ఎలాంటి పొరపాటు జరగలేదని చెప్పుకొచ్చారు. తాము జనరేటర్ల ఆధారంగా విద్యుత్ వినియోగం పొందామని వివరించారు. కానీ ఇక్కడే ఉంది అసలు ట్విస్ట్. కళాశాల యాజమాన్యం అక్రమంగా విద్యుత్ వాడుతున్నా ఎందుకు గమనించలేదని ప్రశ్నిస్తూ, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించారని పేర్కొంటూ, ఈపీడీసీఎల్ పెందుర్తి ప్రాంత డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సిహెచ్.వి.సత్యనారాయణ, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ టీవీఎస్. అన్నపూర్ణయ్యలను చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ సస్పెండ్ చేశారు. నిజంగానే అక్కడ విద్యుత్ చౌర్యం జరగకపోతే, ఇద్దరు అధికారులను ఎందుకు విధుల నుంచి తాత్కాలికంగా తొలగిస్తారనేది ఇక్కడ ప్రశ్న. దీనిని కళాశాల ట్రస్ట్ చైర్మన్ ఎలా సమర్ధించుకోగలరనేది మరో ప్రశ్న. ఇంతకీ ఈసీడీసీఎల్ విధించిన జరిమానాను కళాశాల యాజమాన్యం చెల్లించిందా లేదా అనేది తేలాల్సి ఉంది

# ఏనుగురాయి పంచాయతీలో “ఇది మంచి ప్రభుత్వం”కార్యక్రమం



ముంచంగిపుట్టు సెప్టెంబర్ 26 (మనం న్యూస్) : మండలంలో ఏనుగు రాయి పంచాయతీ లో జంగంసరియా, మజ్జిగూడ, బొండాపుట్టు గ్రామంలో గురువారం టిడిపి క్లస్టర్ ఇంచార్జి మజ్జి చిన్నిబాబు ఆధ్వర్యంలో “ఇది మంచి ప్రభుత్వం” కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి మజ్జి చిన్నిబాబు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం ఏర్పాటైన మొదటిలో నెలలోనే పింఛను 4000 ఇచ్చే కార్యక్రమం చేపట్టిందని, నిరుద్యోగులకు డీఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగాలు భర్తీ చేస్తుందని అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తుందని, రైతులకు ధాన్యం బకాయిలు విడుదల చేయడం జరిగిందని అన్నారు. సూపర్ సిక్స్ పథకం లో ఒకటిగా దీపావళి నుంచి ఉచిత గ్యాస్ ఇవ్వడం జరుగుతుందని, పేదలకు ఆకలి తీరాలని అన్నా క్యాంటీన్ ద్వారా ఐదు రూపాయలకే ఉచిత భోజనం పెట్టే కార్యక్రమం కూటమి ప్రభుత్వం చేస్తుందని ఆయన అన్నారు. సూపర్ సిక్స్ లో ఇచ్చిన ప్రతి హామీ ప్రజలకు వివరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కె అర్జున్, కే కృష్ణ, కే బుద్దు, ప్రసాద్, అర్జున్, అనిల్, సాధురం, సొన్ను, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28,30 తేదీలలో నియోజకవర్గ స్థాయి క్రీడోత్సవాలు

అనకాపల్లి, సెప్టెంబర్ 26 (మనం ప్రతినిధి): అనకాపల్లి పట్టణంలోని స్థానిక జివిఎంసి మెయిన్ హై స్కూల్, ఎన్టీఆర్ స్టేడియం నందు ఈనెల 28, 30 తేదీలలో అనకాపల్లి నియోజకవర్గ స్థాయి క్రీడా ఉత్సవాలు నిర్వహించబడునని. ఈ క్రీడోత్సవాలలో అనకాపల్లి, కసింకోట మండలాలకు ఎంపికైన క్రీడాకారులు పాల్గొంటారని. కోకో కబడ్డీ వాలీబాల్ యోగ చెస్ సెటిల్ బ్యాట్మెంటన్, అథ్లెటిక్స్ క్రీడాంశాలలో ఈ పోటీలు నిర్వహించబడతాయని నియోజకవర్గ ఇన్చార్జి ఏం నాయుడు తెలియజేశారు. 28 వ తేదీ శనివారం ఉదయం పోటీల ప్రారంభోత్సవానికి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మణమ్మ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలియజేశారు. ఈ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేసి ఉమ్మడి జిల్లాలో జరుగు వివిధ క్రీడాంశాల జిల్లా ఎంపికకు నియోజకవర్గం పంపించడం జరుగుతుందని తెలియజేశారు.

# మండల దిశా-దశ మారుస్తానంటున్న ముగ్గురు అధికారులు

**ముగ్గురు అధికారుల పర్యవేక్షణలో మండలంలో జాయింట్ యాక్షన్ కమిటీ కూటమిగా ఏర్పడిన మండల స్థాయి అధికారులు**

**ప్రజలకి అధికారులకి మధ్య వారధిగా నిలవాలని విలేకరులకు విజ్ఞప్తి**

**ప్రజలకు కష్టం వస్తే మధ్యవర్తుల్ని, బ్రోకర్లనీ సంప్రదించకుండా నేరుగా తమ వద్దకు రావాలి**

**పత్రికా సమావేశంలో మాట్లాడిన ఎమ్మార్వో రామకృష్ణ, ఎఫ్ ఆర్ వో దుర్గ కుమార్, ఎస్ఐ కే షరీఫ్**



దేవీపట్నం సెప్టెంబర్ 26 (మనం న్యూస్): మండలంలో గత కొంతకాలంగా జరుగుతున్న అక్రమ వ్యాపారాలు దందాలపై స్పందించిన మూడు శాఖల అధికారులు. అధికారులపై అవాస్తవాలు వెదజల్లుతున్న కొంతమంది పత్రిక విలేకరులపై వారు తీరు మార్చుకోమని సున్నితంగా చెప్పడం జరిగింది.

ఇందుకూరు రేంజ్ ఆఫీసర్ దుర్గ కుమార్ మాట్లాడుతూ సంబంధిత శాఖలపై వచ్చే నిరాధార వార్తలపై సంబంధిత అధికారిని వివరణ అడిగి తెలుసుకొని రాయాలని నిరాధార వార్తలను పబ్లిక్ చేయడం సబబు కాదని వాట్సప్ గ్రూపులో డిబేట్లు పెట్టరాదని ప్రభుత్వ అధికారుల విధులకు భంగం కలిగించేల వ్యవహరించద్దని తెలియజేయడం జరిగింది. మండల తాసిల్దార్ రామకృష్ణ మాట్లాడుతూ గ్రావెల్ గాని కలపగాని బియ్యంగాని తరలించినట్లు అయితే పోలీస్ శాఖ రెవెన్యూ శాఖ అటవీశాఖ మూడు టీములు కలిసి అక్టోబర్ 1తేదీ నుండి రాత్రి పగలు కాకుండా పెట్రోలింగ్ వేగవంత చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. స్థానిక దేవీపట్నం ఎస్సై కే షరీఫ్ మాట్లాడుతూ స్థానికంగా వున్నా సమస్యలపై తప్పకుండా స్పందిస్తామని ఏ విషయమైనా మధ్యవర్తులతో కాదు నేరుగా ప్రజలు అధికారుల దగ్గరికి వచ్చి కలసి సమస్యలను చెప్పి పరిష్కరించుకోవాలని చెప్పడం జరిగింది..



## మహాత్మా గాంధీ జిల్లా నీటి యాజమాన్య పిడి ఎం శివయ్య గ్రామాలలో పనులపై పరిశీలన

పెదబయలు సెప్టెంబర్ 26మనం న్యూస్ :-అల్లూరి జిల్లా పెదబయలు మండలంలో శ్రీయుత పథకసంచాలకులు జిల్లా నీటి యజమాన్య సంస్థ ద్వారగ గలగండ పంచాయతీలో భూమి చదును పనులలో భాగంగా సీత గుంట పంచాయతీలో సిల్వర్ మొక్కలను గ్రామస్థాయిలో పరిశీలన చేశారు ఇందులో భాగంగా గలగండలో పంచాయతీ లో గల మంగబంధ గ్రామంలో పని ప్రదేశంలో మస్టర్ విధానంపై అరా తీశారు పని ప్రదేశంలో కూలీల కు హాజరు విధానాన్ని అందరూ హాజరు సక్రమంగా ఉందని సక్రమంగా నిర్వహిస్తున్నారని వేతనదారులు అందరు కూడా సమయపాలన పాటించి పూర్తిస్థాయిలో పనులు చేసుకోవాలని సూచించారు ఈ పని విధానాన్ని పై ఉపయోగకరమైన విషయాలను అడిగి తెలుసుకున్నారు . అదేవిధంగా సీత గుంట పంచాయతీలో హార్టికల్చర్ ప్లాంటేషన్ సిల్వర్ ఓక్ మొక్కలను పరిశీలించారు, మొక్కలు ఉన్నచోట రైతుకు దుక్కి దున్నడం మూలంగా మొక్క మరింత ఎదుగుదలకు తోడ్పడుతుందని సూచించారు , అనంతరం ఉపాధి హామీ కార్యాలయం నందు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు అందులో భాగంగా అన్ని పంచాయతీల పారంపండ్స్ గోకుల షెడ్ల నిర్మాణం పై 150 రోజులు ఉపాధి హామీ పనులు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టల ద్వారా ఉద్యానవన శాఖ ప్లాంటేషన్లను వేతనాల బకాయిలను తక్షణమే రైతులు అందేలా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఈసీ సింహాచలం సాంకేతిక నాయకులు కృష్ణకుమారి అసిస్టెంట్లు సదానందం సన్యాసమ్మ ఫీల్డ్ అసిస్టెంట్లు సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## ఎటపాక సీఐ ను మర్యాద పూర్వకంగా కలిసిన మువ్వా శ్రీనివాస్




ఎటపాక, సెప్టెంబర్ 26 మనం న్యూస్ :అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ తన బృందంతో అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక సీఐ యం కన్నప్ప రాజు ని గురువారం మర్యాద పూర్వకంగా కలిసి,పుష్ప గుచ్చం అధించి శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న పేకాట, కోండి పందెలు,లాంటి వాటిని అరికట్టాలని ఆయన ను కోరారు. మండలంలో వున్నా సమస్యలను ఆయనకు తెలియపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎటపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు,మాజీ జెడ్పిటిసి గోడేటి రవి కుమార్,టీడీపీ నాయకులు పోసుపులేటి రాంబాబు,ఊకె ముత్తయ్య,పెద్దినేని వెంకటేశ్వర్లు,బడారి భద్రరావు,సత్యనారాయణ,రమేష్, అనుగోజ్ మురళి,మువ్వా రాము,వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.లి

## పసుపు సైనికుడికి ఘన నివాళి



ఎటపాక: సెప్టెంబర్ 26 మనం న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పేరం మల్లికార్జునరావు ఆకస్మితంగా మృతి చెందారు. పేరం మల్లికార్జున రావు పార్దవదేహాని అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేరం మల్లికార్జున రావు 40 సంవత్సరాలుగా పార్టీ ఉడుదుడుకల్లో నిలబడి నిరంతరం పార్టీ శ్రేయస్సు కోసం పార్టీ బలోపేతం కోసం అలుపెరుగని పోరాట యోధుడు పేరం అని ఆయన అన్నారు.ఎటపాక మండల ప్రెసిడెంట్ పుట్టి రమేష్ మాట్లాడుతూ బూత్లెవల్లో పార్టీ ఏజెంట్గా 40 సంవత్సరాలు పురుషోత్తపట్నంలో సేవలందించిన వారు పేరం మల్లికార్జున్ రావు అని పేర్కొన్నారు.రంపచోడవరం నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షులు విజ్జి గిరి రవితేజ,తెలుగుదేశం పార్టీ మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్,ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు,పురుషోత్తపట్నం గ్రామ కమిటీ అధ్యక్షులు చేకూరి వెంకట రమేష్, మువ్వా రాము ,అనుగోజు మురళి పెద్దినేని,రాంబాబు తదితరులు పేరం మల్లికార్జున రావు పార్దవ దేహానికి నివాళులర్పించడం జరిగింది.

## బిల్డర్స్‌పై భారం మోపొద్దు!

**మంత్రి లోకేష్ కు బిల్డర్ల విజ్ఞప్తి**



విశాఖపట్నం సెప్టెంబర్ 26 మనం న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా బిల్డర్లకు భారం పడేలా మెమో నంబర్ 1768902/హెచ్1/2024 ఉందని, గత నెల 20న ప్రభుత్వం జారీ చేసిన ఈ మెమోపై ఏపీ ప్రభుత్వం దృష్టి సారించాలని పలువురు బిల్డర్లు కోరారు. తణుకులో ఇటీవల వెలుగు చూసిన టీడీఆర్ కుంభకోణాన్ని కూడా వారంతా గుర్తు చేశారు. అక్కడి మున్సిపాలిటీ అధికారులు కూడా బిల్డర్లకు ఇబ్బంది పెట్టేలా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు విశాఖలో పర్యటించిన ఏపీ మంత్రి నారా లోకేష్ కు పలువురు బిల్డర్లు మంగళవారమిక్కడ వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే తాము అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం జారీ చేసిన మెమో వల్ల మరింత ఆర్థికంగా నష్టపోతామని బిల్డర్లు ఈ సందర్భంగా లోకేష్ దృష్టికి తెచ్చారు. ఇదే విషయమై తాము ఎమ్మెల్యేలు, ఎంపీలతో పాటు మున్సిపల్ మంత్రి నారాయణ దృష్టికి కూడా తీసుకు వెళ్తామన్నారు. అందుకు స్పందించిన మంత్రి లోకేష్ ఈ విషయమై ఇప్పటికే చర్చలు జరుగుతున్నాయని, బిల్డర్ల సమస్యల్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మంత్రి లోకేష్ ను కలిసిన వారిలో పీవీ ఆదినారాయణ, పీ వెంకట మణి, పృథ్వి, చాందీ, దిలీప్ కుమార్ తదితరులున్నారు.

## మూడో రోజు మొంజపుట్టు, గ్రామంలో " పొలం పిలుస్తుంది " కార్యక్రమం

ముంచంగిపుట్టు సెప్టెంబర్ 26 (మనం న్యూస్) : మండలంలో మూడో రోజు జోలపుట్టు పంచాయితీ మొంజపుట్టు గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసబాబు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు కాఫీ, మిరియాలు సాగు వాటిపై ఆర్థిక అభివృద్ధి, వరి, చోడి, సామలు పంటలలో మేలైన సాగు పద్ధతుల ద్వారా అధిక దిగుబడులను పొందే విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై వివరిస్తూ పశు సంపద ఆవశ్యకత గురించి వివరించి, ప్రకృతి వ్యవసాయంలో గోమూత్రము తేడా వంటి పదార్థాలతో కషాయాల తయారీ వాటి వినియోగం గూర్చి వివరించారు. పశు సంపదల విషయములో టీకాల ఆవశ్యకత గూర్చి రైతులకు తెలియజేశారు. పురుగుల కదలికలను, ఉద్రితిని ఎప్పటికప్పుడు తెలుసుకునుటకు పసుపు రంగు జీరుగు అత్తలను రైతులతో వారి వారి చోడి పంటలో ఏర్పాటు చేశారు. ఒక చదరపు మీటర్ విస్తీర్ణంలో ఉండవలసిన మొక్కలు సాంద్రత గూర్చి వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనువాసబాబుతో పాటు ప్రకృతి వ్యవసాయ కోఆర్డినేటర్ ఆనంద్, వ్యవసాయ ఉద్యాన నాయకులు మోహన్, తరుణ్, కిరణ్, గోపాల్, సీఈవో శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## చిట్టివలస సబ్ స్టేషన్ ఏఈగా గంటి హరికుమార్



తగరపువలస, సెప్టెంబర్ 26, మనం న్యూస్: భీమునిపట్నం జోన్ చిట్టివలస రూరల్ విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ గా గంటి హరికుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన జీ వై రవికుమార్ అనకాపల్లి ఏఈగా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన ఎఇ హరికుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. సిబ్బందిని సమన్వయంతో సకాలంలో స్పందించేలా చర్యలు చేపడతామన్నారు. ఏమన్నా ఇబ్బందులు తలెత్తితే నేరుగా సంప్రదించాలన్నారు. త్వరితగతిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు.సూర్యఘర్ పథకం పై గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తామన్నారు.

## దుకాణం దగ్ధం కావడంతో రోడ్డున పడ్డ బాధిత కుటుంబం

భీమునిపట్నం, సెప్టెంబర్ 26, మనం న్యూస్: జీవనోపాధి కలిగిస్తున్న కిరణా దుకాణం అగ్నికి అహుతి కావడం తో దానిపై ఆధార పడి జీవిస్తున్న పేద కుటుంబం రోడ్డున పడింది. కృష్ణా కాలనీ బస్ స్టాప్ వద్ద వియ్యపు తవుడు కిరణా, పాన్ షాప్ నిర్వహిస్తున్నాడు. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఆకస్మాత్తుగా మంటలు చెలరేగి దుకాణం మొత్తం కాలి బూడిదయింది. సుమారు రూ. 5 లక్షల వరకు ఆస్తి నష్టం



జరిగిందని భాదితుడు విలపిస్తున్నాడు. అదేవిధంగా ప్రక్కనే ఉన్న పీతల వెంకట రావు టైలరింగ్ దుకాణం కూడా పాక్షికంగా కాలి పోయింది. విషయం తెలుసుకున్న 3వ డివిజన్ అధ్యక్షులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు బాధితులను పరామర్శించి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లి ఇరు కుటుంబాలకు న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు.

# అందరి సహకారం భాగస్వామ్యంతోనే పరిశ్రమలలో ప్రమాదాల నివారణ సాధ్యం

**హై లెవెల్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి వసుధా మిశ్రా ఐఏఎస్ (రిటైర్డ్)**



అనకాపల్లి, సెప్టెంబరు 26 (మనం బ్యూరో):- గురువారం అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్ లో ఎసెన్షియా ఫార్మా ప్రమాద ఘటనాస్థలిని,పరవాడ ఫార్మాసిటీ లోని సినర్జీన్ యాక్టివ్ ఇన్గ్రేడియంట్స్ సంస్థ, యూనిట్-3 లో జరిగిన ప్రమాద స్థలిని ప్రభుత్వం నియమించిన హై లెవెల్ కమిటీ సభ్యులు మరియు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పరిశీలించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు, హై లెవెల్ కమిటీ సభ్యులకు ప్రమాదం జరిగిన తీరును, కారణాలను కంపెనీ ప్రతినిధులు వివరించారు.మొదటగా అచ్యుతాపురం సెజ్ లో ఎసెన్షియా ఫార్మా ప్రమాద ఘటనాస్థలిని పరిశీలించి అనంతరం లారస్ లేబ్స్ యూనిట్-2 లో ఉన్న సమావేశ మందిరం లో వివిధ విభాగాల ఉన్నత అధికారులు, ఎసెన్షియా ఫార్మా కంపెనీ ప్రతినిధులతో జరిగిన సమావేశం లో ప్రమాదంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రమాదానికి గల కారణాలను, చోటుచేసుకున్న వైఫల్యాలను అధికారులు శాఖల వారీగా వివరించారు. అనంతరం వివిధ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశమై వారి సూచనలు, సలహాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హై లెవెల్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి వసుదా మిశ్రా మాట్లాడుతూ అందరి సూచనలు, సలహాలు స్వీకరించటానికి ఈమెయిల్ ఐడి, వాటప్స్ గ్రూప్ ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని కమిటీ కన్వీనర్ కు ఆదేశించారు. కమిటీ రిపోర్టులో మంచి సూచనలను తప్పకుండా పొందుపరుస్తామని తెలియజేశారు. పరిశ్రమలలో ప్రమాదాల నివారణకు అందరి సహకారం, నిర్ణీత పరీక్షల నిర్వాహనలో (ఎస్ ఓ పి) భాగస్వామ్యం అవసరమని, అప్పుడే ప్రమాదాల నివారణ సాధ్యమని అన్నారు.రెండవ పూట పరవాడ ఫార్మాసిటీ లోని సినర్జీన్ యాక్టివ్ ఇన్గ్రేడియంట్స్ సంస్థ, యూనిట్-3 లో జరిగిన ప్రమాద స్థలిని పరిశీలించి అనంతరం వివిధ పరిశ్రమల



ప్రతినిధులతో విశాఖ ఫార్మా లిమిటెడ్ సమావేశం మందిరంలో సమావేశమై వారి సూచనలు, సలహాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ పరిశ్రమలలో ప్రమాదాల నివారణకు అందరి సహకారం అవసరమని, దానికై విలువైన సూచనలు సలహాలు ఇవ్వటానికి ముందుకు రావాలని కోరారు. పరిశ్రమల పరిరక్షణకు, కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం నుండి తమ పూర్తి సహకారం అందిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హై లెవెల్ కమిటీ కన్వీనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ చంద్రశేఖర్ వర్మ, ఎవి పటేల్ అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చీఫ్ ఇంజనీర్ ప్రసాద్, డైరెక్టర్ ఆఫ్ బోయిలర్స్ ఉమామహేశ్వరరావు, ప్రొఫెసర్ రాఘవన్ (ఐఐటి చెన్నై), ఆర్డీవో చిన్నికృష్ణ, జోనల్ మేనేజర్ ఏపీఐఐసీ హరి ప్రసాద్, జిఎం ఇండస్ట్రీస్ శ్రీధర్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు ఉచితంగా ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**రిటైర్డ్ జర్నలిస్టులకు రూ. 10వేలు పెంన్షన్, కోవిడ్ తో చనిపోయిన జర్నలిస్టులకు పరిహారం ఇవ్వాలి.**
**మంత్రి నారా లోకేష్ కు జర్నలిస్టు సంఘాలు వినతి.**

విశాఖపట్నం సెప్టెంబర్ 26 మనం న్యూస్: కూటమి ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం జర్నలిస్టులకు ఉచితంగా 4సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు పలు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు వినతి అందజేసి ఆయనతో చర్చించారు .గురువారం విశాఖపట్నం నగరంలోని ఎన్టీఆర్ భవన్ లో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో లోకేష్ ను కలిసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టి తెచ్చారు.ఇతర రాష్ట్రాల్లో రిటైర్డ్ జర్నలిస్టులకు రూ. 10వేల నుంచి రూ. 15వేల వరకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ సదుపాయం కల్పిస్తున్నాయని, అదే మాదిరిగా మన రాష్ట్రంలోనూ కల్పించాలని కోరారు. కోవిడ్ తో మృతి చెందిన జర్నలిస్టులకు రూ.5 లక్షల పరిహారం, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలలో 50 శాతానికి పైగా ఫీజు రాయితీ,ప్రెస్ అక్రిడేషన్లు పెంపు, జర్నలిస్టు సంఘాలకు మీడియా అక్రిడేషన్ కమిటీలలో ప్రాతినిధ్యం, జర్నలిస్టులపై దాడుల నివారణకు ఐ పవర్ కమిటీలు ఏర్పాటు, స్మాల్ దినపత్రికలు, వార,పక్ష,మాస పత్రికలకు సమాచార,పౌర సంబంధాల శాఖ యాడ్స్ విడుదల తదితర సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ సమస్యల పై స్పందించిన లోకేష్ స్కూల్ ఫీజు రాయితీ విషయంలో కలెక్టర్ల తో మాట్లాడుతానని, జర్నలిస్టులకు గృహాలు కేటాయిస్తా మనితెలిపారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో ఎక్కువ సంఖ్యలో జర్నలిస్టులు ఉన్నారని, పరిస్థితులను బట్టి ఇతర సమస్యలను పరిశీలిస్తామని తెలిపారు.లోకేష్ ను కలిసిన జర్నలిస్టు సంఘాల ప్రతినిధుల బృందంలో లోకల్ న్యూస్ పేపర్ అసోసియేషన్(ఎల్ ఎన్ ఏ )అధ్యక్షుడు పి.సత్యనారాయణ,ఐజే యూ సభ్యుడు ఆర్.రామచంద్రరావు,ఏపీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షుడు కె.చంద్రమోహన్, జాప్ ప్రధాన కార్యదర్శి కె. ఎం.కీర్తన్, ఆల్ ఇండియా స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొల్లి కమల్ కుమార్,సీనియర్ జర్నలిస్టులు బి.నారాయణరావు, ఏపీజేయూ అధ్యక్ష,కార్యదర్శులు వెంపలి శ్రీధర్, ఎం. శ్రీహరి, యూనియన్ ప్రతినిధులు బెల్లాన సురేష్, పిల్లా సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# మీది ముంచిన ప్రభుత్వం - మాది మంచి ప్రభుత్వం

**కొణతాల వెంకటరావు**




అనకాపల్లి, సెప్టెంబర్ 26 (మనం ప్రతినిధి):– సూపర్ సిక్స్ పథకాలపై తల్లి కాంగ్రెస్, పిల్ల కాంగ్రెస్ గగ్గోలు పెట్టడం చూస్తుంటే వీరు స్పృహ ఉండి మాట్లాడుతున్నారా మతిభ్రమించి మాట్లాడుతున్నారా లేక పార్టీలు ఉనికి కోసం పాకులాడుతున్నట్టు ఉందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంటు మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు షర్మిల, జగన్ రెడ్డిల పై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలా సూపర్ సిక్స్ పథకాలపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేయడం, పిల్ల కాంగ్రెస్ పులివెందుల శాసనసభ్యులు వైయస్సార్ సిపి అధ్యక్షులు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అన్నారు.జగన్ రెడ్డి మద్యం కుంభకోణం, ఇసుక కుంభకోణం, తిరుమలలో వీరి అవినీతి అక్రమాలు బయటపడతాయని, అలాగే కాదంబరి జత్వాల్ కేసులో కూకటి వేళ్ళు కదులుతాయని ఆందోళనతో ప్రజలను డైవర్ట్ చేయడానికి జగన్ రెడ్డి నానా తంటాలు పడుతున్నారని వెంకటరావు ఘాటుగా విమర్శించారు.మీది ముంచిన ప్రభుత్వం,మాది మంచి ప్రభుత్వం అని,కూటమి ప్రభుత్వం వచ్చిన 90 రోజుల్లోనే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు సూపర్ సిక్స్ లో పెన్షన్ లబ్ధిదారులకు 3 వేలు నుండి 4 వేలు పెంచి ప్రతి నెల ఇంటి వద్దనే ఇస్తున్నారని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం మెగా డీఎస్సీలో 16,816 ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేశారని, డిసెంబర్లో పరీక్షల నిర్వహించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకంలో సంవత్సరానికి మూడు సిలిండర్లు ఇస్తామని చెప్పిన దానికి దీపావళి నుండి అమలు చేయడానికి ప్రభుత్వం కంకణం కట్టుకుందని, అలాగే ఉచిత బస్సు సౌకర్యం కోసం ఆర్టీసీ యాజమాన్యంతో పాటు మంత్రివర్గ సభ్యులు ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న తీరుతన్నులు పరిశీలన చేస్తున్నారని, వచ్చే శాసనసభ సమావేశాల్లో బీసీలకు రక్షణ కల్పించడానికి చట్టం చేస్తామని క్యాబినెట్ తెలియజేసిందని, తల్లికి వందనం ప్రతి విద్యార్థికి పదిహేను వేల రూపాయలు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటన చేసి అమలు చేస్తామని వాగ్దానం చేశారని వెంకటరావు అన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలలో రాష్ట్రాన్ని ఆర్థికంగా సర్వనాశనం చేశారని, ఇటీవల ఆర్బిఐ అధికారిక సమాచారం ప్రకారం 2019 తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు అప్పు 2,64 లక్షల కోట్లు, నెలవారి వడ్డీ 2100 కోట్లు, జగన్ రెడ్డి అరాచకాలు పర్యంసాన%శీ% 2019–2024 నాటికి రాష్ట్రం అప్పు 14 లక్షల కోట్లు, నెలవారి వడ్డీ 8,320కోట్లు, ఇంకా కాగ్ రిపోర్ట్స్ 2023–2024 కాలానికి వివరాలు రావాల్సి ఉందని, దాదాపు 78 వేల కోట్లు లెక్కలు లేవని చెప్పటం చూస్తే అసలు ఎన్ని లక్షల కోట్లు అవినీతి జరిగిందో తెలియటం లేదని, జగన్ రెడ్డి రాష్ట్రాన్ని ఇ%శీ%త నాశనం చేసి 100 రోజుల్లోనే తల్లి కాంగ్రెస్ పిల్ల కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి చేయడం చూస్తే రాజకీయ లబ్ధి పొందాలని ప్రజల్ని రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నారని అర్థమవుతుందని వెంకటరావు మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకానికి అనుగుణంగా ముందుకు వెళుతుందని ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చుకుంటూ ముందుకు వెళుతున్న తరుణంలో ఇంకా రాష్ట్రంలో అరాచకాలు చేయడానికి జగన్ రెడ్డి కుయుక్తులు పన్నుతున్నారని జగన్ రెడ్డి ఆటలు సాగవని చట్టం ముందు దోషులుగా నిలబెట్టే పరిస్థితి ఉందని వెంకటరావు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల క్రీడా పోటీ,విద్యార్థులకు స్ఫూర్తి దాయకం.

అనంతగిరి సెప్టెంబర్26(మనంన్యూస్) మండలంలోని శివలింగపురం ఆశ్రమ పాఠశాలలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు క్రీడపోటీ కార్యక్రమం అనంతగిరి



మండల శాఖ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతగిరి మండల జడ్పిటిసి దిసరి. గంగరాజు,ఎంపీపీ శెట్టి నీలవేణి,ఎస్ టి కమిషన్ మెంబర్ కొర్ర రామలక్ష్మి,స్థానిక సర్పంచ్ సారా సీతయ్య ప్రారంభ కార్యక్రమం వారిచేతులామీదుగా క్రీడా పోటీల చేపట్టేరు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీపీ జడ్పీటిసిమాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుటకు ఈ క్రీడా స్ఫూర్తి దాయకం తద్వారా విద్యార్థులకు స్ఫూర్తి నింపారని, విధంగా ఉల్లాసంతో ఆటల వల్ల మంచి ఆరోగ్యకరమైన వాతావరణంలో విద్యార్థులకు విద్యబుద్ధులు నేర్పడానికి ఆస్కారం అవుతుందని అన్నారు విద్యార్థులకు ఆటలు పాటలు నేర్పించే ఉపాధ్యాయులు ఈరోజు పిల్లల వలె మారి ఆటలు ఆడటం ఆనందంగా ఉందని తెలిపారు. జిల్లా రాష్ట్రస్థాయిలో కూడా యుటిఎఫ్ సభ్యులు కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ సభ్యులు అల్లూరి జిల్లా కార్యదర్శి పుడికి దేముడు అనంతగిరి మండలం అధ్యక్షులు శ్రీ వి. వి. ఈశ్వరరావు, కార్యదర్శి బిడ్డ. సింహాచలం, ఉమ్మడి జిల్లా సహాధ్యక్షులు శెట్టి. రాంబాబు, సీనియర్ యుటిఎఫ్ నాయకులు గుజ్జెల. కొండబాబు,బోనంగి సత్యనారాయణ పడాల్, మహిళా అధ్యక్షులు వి.వి ఉషారాణి, హైమావతి మరియు పెద్ద సంఖ్యలో యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా పౌష్టికాహార మహోత్సవాలు

**ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక శాసనసభ్యులు కె ఎస్ ఎన్ ఎస్ రాజు**

చోడవరం సెప్టెంబర్ 26 (మనం న్యూస్):– చోడవరంలో పౌష్టికాహార మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చోడవరం శాసనసభ్యులు కె ఎస్ ఎన్ ఎస్ రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లల కోసం ప్రభుత్వం ఇటువంటి మంచి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు, అంతే కాకుండా పౌష్టికాహారం లోపంతో ఎంతోమంది స్త్రీలు కొన్ని వ్యాధులు బారిన పడుతున్నారన్నారు, ఇకనుంచి ఇటువంటి సమస్య ఉండదని, అందుకే ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు, చిన్నపిల్లలకు మంచి పౌష్టికాహారం అందజేస్తున్నారని ఆయన తెలిపారు. ఇటువంటి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంత కార్యక్రమంలో పాల్గొని వారికి పౌష్టికాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చక్కర కర్మాగారం చైర్మన్ గూనూరు మల్లు నాయుడు, ఎంపీడీవో, ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ అధికారిని, అంగన్వాడీలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం

**విద్యార్థులు చే అవగాహన ర్యాలీ పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించడమే కాక స్వచ్ఛత హి సేవ కార్యక్రమం - జోనల్ కమిషనర్ వి. అయ్యప్ప నాయుడు**




అనకాపల్లి, సెప్టెంబర్ 26 (మనం ప్రతినిధి):– స్వచ్ఛత హి సేవ 2024 అనకాపల్లి జిల్లా కలెక్టర్ మరియు జివియంసి కమిషనర్ ఆదేశముల మేరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమం లో భాగంగా గురువారం అనకాపల్లి జోన్ లో 83 వ వార్డు పరిధిలో 9వ సచివాలయం భీముని గుమ్మం పరిధిలో భీముని గుమ్మం, రైల్వే స్టేషన్, రింగ్ రోడ్ ప్రాంతాల్లో స్వచ్ఛత హి సేవ స్వచ్ఛ సర్వేక్షన్ 2024 కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా సుమారు 150 మంది విద్యార్థినులుతో భీముని గుమ్మం, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో, రింగ్ రోడ్డు పురవీధుల్లో స్వచ్ఛత హి సేవ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి జోన్ జీవీఎంసీ జోనల్ కమిషనర్ వి. అయ్యప్ప నాయుడు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పై సీజనల్ వ్యాధులపై వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించడమే కాక స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమం విశిష్టతను తద్వారా కలిగే ప్రజలకు జరిగే మేలు గూర్చి తెలిపారు. అలాగే అనకాపల్లి జోన్ అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ ఇంచార్జ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం నిషేధం కోసం తీసుకోవాల్సిన చర్యలు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమం లో అనకాపల్లి శానిటరీ సూపర్వైజర్ రాత్తాపు రవి, శానిటరీ ఇన్స్పెక్టర్లు మాడుగుల అప్పారావు, మాణిక్యాల రావు, సిహెచ్ గణేష్, సంతోష్ కుమార్, స్వచ్ఛ భారత్ ఇంచార్జు దాడి భాస్కర్ రావు, అనకాపల్లి వార్డు పర్యావరణ కార్యదర్శులు, ఇతర సచివాలయం కార్యదర్శులు ఆర్పీలు, పీహెచ్ సిబ్బంది ఇతర అధికారులు, పీహెచ్ మేస్త్రీలు సూపర్వైజర్లు, భీముని గుమ్మం స్కూల్ బోధన సిబ్బంది అప్పారావు మాస్టారు, భాషా, రాజు ఇతర బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





# తులసినగర్ సబ్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా వైద్య ఆరోగ్య టాస్క్ ఫోర్స్ బృందం

అనకాపల్లి, సెప్టెంబర్ 26 (మనం ప్రతినిధి):– అనకాపల్లి జిల్లా యలమంచిలి పరిధిలో గల సోమలింగపాలెం యూపీహెచ్సీ లో గల తులసినగర్ సబ్ సెంటర్ లో ప్రజలకు అందుతున్న సేవల పై అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ టాస్క్ ఫోర్స్ బృంద%శీ% పరిశీలించారు. గర్భిణీలకు, కౌమరా బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రభాలకుండా చూడమని, స్కూల్ పిల్లలకు గుడ్ టచ్, బాడ్ టచ్ లపై అవగాహన కల్పించమని టీం లీడర్ డాక్టర్ లూసి కార్డిలియా తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా గణా%శీ% కాధికారి ఎ. రామచంద్ర రావు. డీపీవో జగదీష్, డేటా మేనేజర్ – వై. జనార్ధన్, సోమలింగపాలెం, పెదపల్లి యూపీహెచ్సీ ల ఎఎన్ఎం లు, ఆశలు పాల్గున్నారు.



# గ్రామ వాలంటీర్లను విధుల్లోకి చేర్చాలి!

**మండల పరిషత్ అధికారికి వినతి పత్రం అందజేత!**

పెదబయలు సెప్టెంబర్ 26మనం న్యూస్ : గ్రామ వాలంటర్ల వ్యవస్థను పునరుద్ధరించి ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉండేందుకు ప్రభుత్వం కృషి చేయాలని మండల సంఘ అధ్యక్షులు గెమ్మెలి తాతబాబు కోరారు. అల్లూరి జిల్లా పెదబయలు మండల కేంద్రంలో వాలంటర్ల యూనియన్ ఆధ్వర్యంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల లో చంద్రబాబు నాయుడు వాలంటర్ల వ్యవస్థను కొనసాగించి పదివేల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చి ఎన్నికలలో గెలుపొంది, వాలంటర్ల ఊసే మరచిపోవడం విచారకరమని అన్నారు, ఏజెన్సీ ప్రాంతంలో, నిరుపేద కుటుంబంలో ఆర్థికపరంగా కుటుంబీకులు రోడ్డున పడ్డామని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వాలంటర్ల వ్యవస్థను పునరుద్ధరించాలని పలు వాలంటర్లు కోరారు. ఈ కార్యక్రమంలో కె సీలి రమేష్ కె అప్పన్న 23 గ్రామపంచాయతీ వాలంటర్లు పాల్గొన్నారు.

# బొజ్జన్నకొండ బుద్దిస్ట్ డిస్టినేషన్ లైట్ అండ్ సౌండ్ షో ప్రారంభోత్సవ కార్యక్రమం

**జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**



అనకాపల్లి, సెప్టెంబర్ 26 మనం బ్యూరో :-ఈనెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని అనకాపల్లి జిల్లాలో బొజ్జన్నకొండ బుద్ధిష్ట్ డెస్టినేషన్ లైట్ మరియు సౌండ్ షోను గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, మరియు రాష్ట్ర టూరిజం కల్చర్ అండ్ సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ చే వర్చువల్ గా ప్రారంభించబడుతుందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. అనకాపల్లి జిల్లాలో బొజ్జన్న కొండ చాలా ఆహ్లాదకరమైన ప్రాంతమని విశిష్టత కలిగి ఉన్నదని, అటువంటి ప్రదేశాన్ని మరింత పర్యాటక ప్రాంతంగా రూపు దిద్దేందుకు టూరిస్ట్ అమినిటీ సెంటర్ మరియు లైట్ అండ్ సౌండ్ సిస్టమ్ నీ ఏర్పాటు చేయడం జరిగింది అని, ప్రభుత్వం అన్ని విధాలుగా బొజ్జన్న కొండ ను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన బొజ్జన్న కొండ చుట్టూ అందమైన కొండలతో ఉంటుంది ఆహ్లాదకరమైన వాతావరణం దీని ప్రత్యేకత. దేశంలో అత్యంత విలువైన వారసత్వ నిర్మాణాల్లో నేటికీ చెక్కుచెదరక నిలిచిన ఈ ప్రదేశం ఓ ముఖ్యమైన పర్యాటక గమ్యస్థానం అని తెలిపారు.




# పొలిటికల్ ఈవెంట్‌కి తెరలేపిన జగన్

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు**



భీమునిపట్నం, సెప్టెంబర్ 26, మనం న్యూస్: తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి కలిపి తిరుమలను అపవిత్రం చేసింది చాలదన్నట్లు ఆలయాల్లో పూజలు చేయండని వైసిపీ కేడర్ కి పిలుపునివ్వడంపై టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విస్మయం వ్యక్తం చేసారు. వైసిపీ ఐదేళ్ల పాలనలో తిరుపతినే కాకుండా రాష్ట్రంలో ఉండే అన్ని దేవాలయాలను భ్రష్టు పట్టించారని అన్నారు. అంతే కాకుండా ప్రధమ దేవాలయాల్లో భక్తులకోసం ఏర్పాటు చేసిన అన్నధానాల్లోని, లడ్డూ ప్రసాదంలోను కమీషన్లకు కక్కుర్తి పడి జంతువుల కొవ్వుతో తయారు చేసిన నెయ్యి వాడి చేయరాని తప్పులు చేసి ఇప్పుడు కాకమ్మ కబుర్లు చెబుతున్నారని దుయ్యభట్టారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా రాష్ట్రంలో అనేక దేవాలయాలపై దాడులు జరిగాయని గుర్తు చేసారు. అంతర్వేదిలో రథం తగులబెట్టారని, రామతీర్థాలలో శ్రీరాముని విగ్రహాన్ని ద్వంశం చేశారని ఇలా అనేక దేవాలయాలపై దాడులు చేసి హిందువుల మనోభావాలు దెబ్బతీశారని అన్నారు. ఇలా ఒకటా రెండా చెప్పుకుంటూపోతే చేసిన నిర్వాహకాలు చాలా ఉన్నాయని అన్నారు. అవన్నీ కాకుండా ఇప్పుడు తిరుపతి లడ్డూ వ్యవహారం బయటపడేసరికి ఆలయాల్లో పూజలు చేయాలని చెప్పడం రాష్ట్రంలో పొలిటికల్ ఈవెంట్ కి తెరతీశారని అన్నారు. మీరు చేసిన తప్పులకు దేవుడు 11 రూపంలో శిక్ష వేసాడని అయినా బుద్ధి రావట్లేదని అన్నారు.

# ఎమ్మెల్యే పర్యటన విజయవంతం

**బిజెపి జిల్లా సెక్రటరీ పాయం వెంకయ్య**



చింతూరు మనం న్యూస్ సెప్టెంబర్26: వీలిన మండలాలలో ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పర్యటనలో భాగంగా పెద్దార్కూర్, అభిచార్ల గ్రామపంచాయతీ ప్రజలు రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శిరీష దేవి పర్యటనను విజయవంతం చేసినందుకు ఈ ప్రాంత ప్రజలకు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు బిజెపి జిల్లా సెక్రటరీ పాయం వెంకయ్య కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా పాయం వెంకయ్య మాట్లాడుతూ, గతంలో సిపిఎం, వైసీపీ నాయకులు ఈ ప్రాంతాన్ని వారి గుప్పిట్లో ఉంచుకొని కొన్ని సంవత్సరాలుగా ఏమి అభివృద్ధి చేయలేకపోయారని విమర్శించారు. వారు అధికారంలో ఉండి కూడా ప్రజా సమస్యలను పరిష్కరించలేకపోయారని తెలిపారు. నాడు సమస్యలను పట్టించుకోకపోగా, నేడు కూటమి ప్రభుత్వం ఆవిర్భవించి కేవలం 100 రోజులు కె సమస్యలు గుర్తుకు వచ్చాయా అని ప్రశ్నించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ఎమ్మెల్యే పర్యటనలు రాద్ధాంతం చేయాలని చూడడం సమంజసమే నా అని ప్రశ్నించారు. ఐదు సంవత్సరాలుగా అధికారంలో ఉండి ఏ అభివృద్ధి పని చేయకపోవడంతో కనీస ప్రతిపక్ష హెూదా కూడా రాలేదని, ఇప్పుటి కీ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని వ్యాఖ్యానించారు. సిపిఎం పార్టీ నాయకులు, వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. సిపిఎం, వైసిపి పార్టీలను తోడుదొంగలుగా అభివర్ణిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలను ఓటమి తప్పదని హెచ్చరించారు. గతంలో సిపిఎం నాయకులు ఈ ప్రాంతంలో ఎన్నో సార్లు ఎమ్మెల్యేలను గెలిపించినప్పటికీ, ఈ ప్రాంత ప్రజలకు ఏమాత్రం అభివృద్ధి చేయలేకపోయారని వెంకయ్య ప్రశ్నించారు.

వెంకయ్య అభివృద్ధి గురించి మాట్లాడుతూ, గత వరదల సమయంలో ఎమ్మెల్యే శిరీష దేవి ఐదు నుంచి ఆరు సార్లు పర్యటించి, వరద బాధితులకు అండగా నిలిచారని గుర్తుచేశారు. పోలవరం బ్యాక్ వాటర్ వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రాంతాల కోసం శిరీష దేవి అసెంబ్లీలో గళమెత్తారని, ఇప్పటికే ముఖ్యమంత్రి గారితో పలుమార్లు మన ప్రాంత ప్రజల పునరావాసం గురించి మాట్లాడారని తెలియజేశారు. అందుకే ఆమెకు ప్రజలు పూర్తిగా మద్దతు తెలుపుతున్నారని పాయం వెంకయ్య తెలిపారు.

# గ్రామ సభలను రాజ్యాంగబద్ధంగా జరిపించాలని జిల్లా కలెక్టరుకి విజ్ఞాపన

**ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కె. వి రమణ.**



దేవరాపల్లి సెప్టెంబర్ 26 (మనం న్యూస్):- వచ్చేనెల అక్టోబర్ మూడో తేదీ నుంచి జరగనున్న గ్రామ సభలను జిల్లాలోని అన్ని పంచాయతీలలో సక్రమ నిర్వహణకు తగు ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కె.వి. రమణ జిల్లా కలెక్టర్కు విజ్ఞాపన పత్రాన్ని ఇచ్చియున్నారు. ఈ సందర్భంగా కె.వి.రమణ విలేకరులతో మాట్లాడుతూ ఏడాదిలో వచ్చే ఈ మూడవ గ్రామసభ లో ప్రధాన అంశము ఇంతవరకు జరిగిన ప్రజాపనులు మరియు సంక్షేమ పథకాలు వాటి చేరిక ఆర్థిక ప్రగతి,పురోగతి గూర్చి చర్చించడం జరుగుతుందని, జిల్లాలో ఉన్న అన్ని మండలాల పంచాయతీ విస్తరణ అధికారులు వారం రోజులు ముందుగా గ్రామ సభల షెడ్యూల్ విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ ని డిపిఓ ని కోరి ఉన్నామని దీనికి అనుగుణంగా గ్రామపంచాయతీ కార్యదర్శులు తమ పంచాయతీ ప్రగతి నివేదికలను సిద్ధం చేసుకోవాలని అన్నారు. గ్రామ సభలకు గ్రామ కార్యదర్శి రాజ్యాంగం చట్టం చెప్పిన రీతిలో వివిధ రూపాలలో విస్తృత ప్రచారం చేసి గ్రామ సభకు సభ్యులైనటువంటి ఓటర్లను హాజరయ్యేలా చూడాలని, ప్రజా ప్రతినిధులకు, ఎన్జీవోల కు గ్రామసభల షెడ్యూల్డ్ కాపీని అందిస్తూ గ్రామ సభలో పాల్గొనమని ఆహ్వానం చేయాలని,ఈ విషయములన్నిటిపై మండల స్థాయి అధికారులకు తగు ఆదేశాలను జారీ చేయాలని జిల్లా కలెక్టర్ డిపిఓ లకు విజ్ఞాపన పత్రం ఇచ్చి ఉన్నామని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కె.వి. రమణ అన్నారు.

# మాది మంచి ప్రభుత్వమని ప్రజలే చెబుతున్నారు

**రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చవలం శివరామకృష్ణ**
**ఖజానా ఖాళీ అయినా 1వ తేదీన అందుతున్న జీతాలు, ఫించన్లు**
**100 రోజుల్లోనే అద్భుతమైన పాలన అందించాం**



దేవీపట్నం సెప్టెంబర్ 26 (మనం న్యూస్):కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు అద్భుతమైన పరిపాలన అందించారని, "ఇది మంచి ప్రభుత్వం" అని ప్రజలే చెబుతున్నారని రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చవలం శివరామకృష్ణ తెలిపారు. గురువారం ఇందుకూరు పంచాయతీ చిన్న భీంపల్లి, ఇందుకూరు గ్రామాల్లో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలు పంపిణీ చేసి ఇంటింటికి స్టిక్కర్లు అతికించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సంవత్సరానికి రూ.250 లెక్కన ఫించను పెంచారని, కానీ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు ఇచ్చిన మాటని తప్పకుండా ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచారని అన్నారు. ఇందులో భాగంగా రూ.3 వేలు పింఛన్లు రూ.4 వేలకు చేశారని, దివ్యాంగులకు ఏకంగా రూ.6 వేలు పింఛన్ ఇస్తున్నామన్నారు. అదే విధంగా నిరుద్యోగు యువత కోసం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి 16437 మందికి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక 1వ తేదీనే ఉద్యోగస్తులందరికి జీతాలు ఇస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో ఏరోజు జీతాలు పడుతాయో తెలియని పరిస్థితిలో ఉద్యోగులు పని చేశారన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఖజానా ఖాళీ అయినా, రూ.10 లక్షల కోట్లు అప్పులో ఉన్నా, 1వ తేదీనే ఉద్యోగులకి జీతాలు, ఫించను దారులకు ఫించన్ల పంపిణీ చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అని ప్రశంసించారు. అదేవిధంగా గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన రూ.1674 కోట్ల నిధులను రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను గత ప్రభుత్వం దుర్వినియోగం చేసి అభివృద్ధిని మరచిపోతే కూటమి ప్రభుత్వం రాగానే రూ.1452 కోట్లు పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు ఇచ్చి అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు తీయిస్తున్నారన్నారు. పేదవాడు 5 రూపాయలకే కడుపు నిండా భోజనం చేసే అన్న క్యాంటీన్లను మూయించి 2 లక్షల 25 వేల మంది పేదల నోటికాడ కూడు తీయించిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అయితే చెప్పిన మాట ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 175 అన్నక్యాంటీన్లను రీఓపెన్ చేసిన ప్రభుత్వం తమ కూటమి ప్రభుత్వం అని శివరామకృష్ణ అన్నారు.



కూటమి ప్రభుత్వం రాగానే ప్రజలకు నష్టం సమకూర్చే ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేశామని, ఇలా అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అద్భుతమైన పరిపాలన అందించారని తామంతా సంతోషంగా ఉన్నామని ప్రజలే చెబుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల పార్టీ ప్రెసిడెంట్ మరిశెట్ల వెంకటేశ్వరరావు (బుజ్జి), రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి గోళ్ళ చంటిబాబు, నియోజవర్గ మీడియా కోఆర్డినేటర్ కేశవరపు చంద్రకుమార్, మండల మాజీ కార్యదర్శి కిర్తి గంగరాజు.మాజీ ఎంపీటీసీ సారపు రాంబాబు.మాజీ సర్పంచ్ కందికొండ గౌరిశ్వరి. నేరం సీతమ్మ.రాజు . శ్రీనివాస్ సుబ్బారావు, రాచ శ్రీనివాస్ రెడ్డి,దబ్బా నాని,. సచివాలయ సిబ్బంది మండలం లోని కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# "మహాజన సభ"లో ఫ్యాక్టరీ అభివృద్ధి కోసం తగిన నిర్ణయాలు తీసుకోవాలి

**రైతుల బకాయిలు, కార్మికుల వేతన బకాయిలు తక్షణమే చెల్లించాలి**
**రైతు కూలీ సంఘం కార్యదర్శి కోన మోహనరావు**



చోడవరం సెప్టెంబర్ 26 (మనం న్యూస్):– గురువారం ఉదయం చోడవరం లో రైతు కూలీ సంఘం(ఆంధ్రప్రదేశ్) జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా, జిల్లా కార్యదర్శి కోన మోహన్ రావు మాట్లాడుతూ,గోవాడ సుగర్ ఫ్యాక్టరీ గత ఆరేళ్ల క్రితం వరకు ఏడాదికి 5లక్షల టన్నులకు పైగా క్రషింగ్ చేస్తూ, రాష్ట్రంలోనే ప్రథమ స్థాయిలో ఉండేది, కానీ డబ్ల్యుటివో (ప్రపంచ వాణిజ్య సంస్థ)ఆదేశానుసారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించిన విధానాలతో, విదేశాల నుండి ఇబ్బడిముబ్బడిగా పంచదార దిగిమతులు పెంచి, దేశంలో ఉత్పత్తి అవుతున్న పంచదారకు గిట్టుబాటు ధర లేకుండా చేశారన్నారు. గోడౌన్లలో పంచదార నిల్వలు పేరుకుపోయి, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం, దీనికి తోడు ఫ్యాక్టరీ పాలక వర్గాలు,అధికార యంత్రాంగాలు కుమ్మక్కై అవినీతి , అక్రమాలకు 'అక్షయపాత్ర'గా ఫ్యాక్టరీలను మార్చడం,ఉప ఉత్పత్తుల పై ఫ్యాక్టరీకి ఆర్థిక తోడ్పాటును అందించే యూనిట్లు ఏర్పాటు చేయకపోవటంతో, రాష్ట్రంలో సహకార రంగ ఫ్యాక్టరీలు మూతబడ్డాయి అని,తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న గోవాడ సుగర్ ఫ్యాక్టరీ మాత్రమే మిగిలింది అని,రైతుల బకాయిలు సకాలంలో చెల్లించకపోవడంతో, పెట్టుబడుల విపరీతంగా పెరిగి ఫ్యాక్టరీ చెల్లించే మద్దతు ధర గిట్టుబాటు కాకపోవడంతో రైతులు క్రమేనా చెరుకు సాగును తగ్గించారన్నారు.గోవాడ సుగర్ ఫ్యాక్టరీ గత ఏడాది క్రషింగ్ 1లక్ష 70వేల టన్నులకి ఘోరంగా పడిపోవడమే దీనికి పెద్ద ఉదాహరణ అని, ఈనెల 28న గోవాడ సుగర్ ఫ్యాక్టరీ మహాజన సభ జరగబోతున్నది అని,కానీ ఇప్పటికీ రైతులకు గత సీజన్ లో ఉన్న బకాయిలు, కార్మికుల వేతన బకాయిలు, పిఎఫ్,ఓటి మొదలైనవి ఇంకా చెల్లించాల్సి ఉందన్నారు. గత పదేళ్ల కాలంలో టిడిపి, వైసిపి, నేటి కూటమి ప్రభుత్వాలతో సైతం ఎన్నికల సమయంలో ఫ్యాక్టరీ రైతులకు, కార్మికులకు ఫ్యాక్టరీ అభివృద్ధి కోసం అనేక హామీలు ఇచ్చి ఉన్నారు,ఎవరు కాదన్నా ఫ్యాక్టరీ చుట్టూనే రాజకీయాలు తిరుగుతున్నాయి కానీ ఎన్నికల అనంతరం అవన్నీ నీటి మీద రాతలు గానే మారిపోతున్నాయి అని, గత రెండు దశాబ్దాలుగా ఫ్యాక్టరీలో నెలకొల్పుతామన్న ఇథనాల్ ప్లాంట్/ డిస్టలరీ యూనిట్ నేటికీ కాగితాల పైనే ఉంది అన్నారు.కావున 23,500 మంది సభ్య రైతులు,1000 మంది కార్మిక కుటుంబాలకు ఉపాధి చూపిస్తున్న ఫ్యాక్టరీ మనుగడ కోసం ఈ మహాజనసభలో తగిన నిర్ణయాలు తీసుకోవాలని ఆ వైపుగా రైతులు, కార్మికులు ప్రభుత్వాన్ని,ఎమ్ పి, ఎమ్ ఎల్ ఏ లను, అధికార యంత్రాంగాన్ని డిమాండ్ చేయాలని రైతుకూలీ సంఘం విజ్ఞప్తి చేసి వారి డిమాండ్గాస్ గా చెప్పాలి అని, రైతుల బకాయిలు, మరణించిన సభ్య రైతుల ఇన్సూరెన్స్ బకాయిలు కలిపి 9కోట్లు, కార్మికులకు 3 కోట్లకు పైగా పెండింగ్లో ఉన్న జీతాలు, పిఎఫ్, ఇన్సూరెన్స్, ఓటిల బకాయిలను తక్షణమే చెల్లించాలి,రైతులకు టన్నుకు రూ. 4000/–లు మద్దతు ధర ను ప్రకటించాలి,ఫ్యాక్టరీ రైతులకు చెల్లిస్తున్న మద్దతు ధరపై రాష్ట్ర ప్రభుత్వం 'సలహాధర'ను ప్రకటించాలి,ఫ్యాక్టరీ ఓవర్హాలింగ్ పనులను పూర్తిస్థాయిలో నిర్వహించి, కాలం చెల్లిన యంత్రాలను మార్చి ఫ్యాక్టరీ క్రషింగ్ సీజన్ లో ఎటువంటి తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు.గత పదేళ్ల కాలంలో ఫ్యాక్టరీలో అమ్మకాలు, కొనుగోలులో, నిర్వహణలో జరుగుతున్న అవినీతి, కుంభకోణాలపై, వినిపిస్తున్న ఆరోపణలు పై నేటి వరకు తీసుకున్న చర్యలను మహాజన సభ లో ప్రకటించి దోషుల నుండి నష్టపరిహారం రికవరీ చేయాలి అని డిమాండ్ చేసారు.ఈ సీజన్లో డిస్టలరీ యూనిట్ ఏర్పాటు జరిగితే, దాని మీద వచ్చే ఆదాయాన్ని సభ్య రైతులకు చెల్లించటంలోనూ, ప్లాంట్ ఏర్పాటు పై స్పష్టతను ఇవ్వాలి అని కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు బేరా.జగదీశ్వరరావు,గొర్లి రాజు,అయితిరెడ్డి అప్పలనాయుడు పాల్గొన్నారు.



# పేద విద్యార్ధులకు పుస్తకాలు వితరణ

అనకాపల్లి, సెప్టెంబర్ 26 (మనం ప్రతినిధి):– అనకాపల్లి పట్టణంలోని స్థానిక అమరజీవి పొట్టి శ్రీరాములు భవన్ మెయిన్ రోడ్డు కీర్తిశేషులు పీరాట్ల నరసింహామూర్తి వెంకటరమణమ్మ దంపతుల మినీ ఫంక్షన్ హాల్ లో 340 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదు పుస్తకాలు చొప్పున 1700 పుస్తకాలను అనకాపల్లి టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ అల్లు వెంకటేశ్వరరావు చేతుల మీదుగా వితరణ జరిగిందని ఇప్పుడే చెప్పాను ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ తెలియజేశారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబానికి చెందిన నరసింహామూర్తి 2006లో 2 వేల రూపాయలతో ప్రారంభించిన శాశ్వత విద్యానిధి పథకం నాలుగు లక్షల 50 వేల రూపాయలు ఉందని నగదు బ్యాంకులో డిపాజిట్ చేసి తద్వారా వచ్చిన వడ్డీతో ప్రతి సంవత్సరం మధ్య తరగతి విద్యార్థులకు పుస్తకాల రూపంలో పెన్నులు పెన్సిళ్లు బహూకరించడం అభినందనీయమని వెంకటేశ్వరరావు అన్నారు. చేయూత ఫౌండేషన్ విశాఖపట్నం వారు ఈపూరి బుచ్చిరాజు మాట్లాడుతూ ఒక సాధారణ వ్యక్తి అమరజీవి పేరుతో భవన నిర్మాణం చేసి సేవా కార్యక్రమాలు స్లేగా నియమము అని అన్నారు. అగనంపూడి అభివృద్ధి కమిటీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ పేద విద్యార్థులకు క్రమం తప్పకుండా పుస్తకాల వితరణ చేయడం అభినందిమన్నారు బొడ్డేడ అప్పారావు మాట్లాడుతూ నరసింహామూర్తి ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తున్న నరసింహామూర్తికి మనందరం సహకరించాలని అన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన అతిధులందరకు నరసింహామూర్తి సాలువతో సత్కరించారు. బళ్లా నాగభూషణం వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

# మద్యం తరలిస్తున్న ఒక వ్యక్తి అరెస్ట్

గొలుగొండ సెప్టెంబర్ 26 (మనం న్యూస్):– అక్రమంగా మద్యం అమ్మకానికి తరలిస్తున్న రమణ అనే వ్యక్తినీ ఏ ఎల్ పురం, కొంగసింగి సెంటర్లో పట్టుకొని అతని వద్ద నుంచి 7 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు కృష్ణదేవిపేట ఎస్సై టి దివ్య తెలిపారు.అలాగే ఎస్సై దివ్య మాట్లాడుతూ గ్రామాల్లో మద్యం అమ్మకాలు, నాటు సార తయారీ మరియు అమ్మకాలు, గంజాయి తరలిస్తున్న మరియు నిలవ చేసిన ప్రదేశాలు పోలీసులకి ప్రజలు సమాచారం ఇవ్వాలన్నారు.మరియు ఇసుక తవ్వకాలు జరగకుండా ఉండేలా నిరంతరం ప్రత్యేకంగా నిఘా పెట్టామన్నారు.



## వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న నూతన రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు పీలా, బత్తుల

అనకాపల్లి, సెప్టెంబర్ 26 (మనం ప్రతినిధి):– తిరుమల తిరుపతిలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, టీడీపి జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మల్ల సురేంద్ర దర్శించుకున్నారు.



## సాంఘిక సంక్షేమ హాస్టల్లో తాగునీటి బోరు ఏర్పాటు

**ఆర్థిక సహాయం చేసిన ఆయుర్వేద వైద్యుడు జమాల్ ఖాన్**




చింతూరు, మనం న్యూస్ సెప్టెంబర్ 26: సాంఘిక సంక్షేమ హాస్టల్లో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉండటంతో, ఆయుర్వేద వైద్యుడు జమాల్ ఖాన్ తన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 60 వేల రూపాయల వ్యయంతో 100 అడుగుల బోరు వేయించారు. హాస్టల్లోని 200 మంది విద్యార్థులు నీటి ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, వార్డెన్ తాతాజీ ద్వారా ఈ సమస్య జమాల్ ఖాన్ దృష్టికి తీసుకురాగ, ఆయన స్వయంగా హాస్టల్కు వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్ పాల్గొని, జమాల్ ఖాన్ సేవలను అభినందించారు.

## ఇందిరానగర్లో భారీ వర్షాలుకు కూలిపోయిన గృహం

**నిరాశ్రాయలైన కుటుంబం, ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి**





అనకాపల్లి, సెప్టెంబర్ 26 (మనం ప్రతినిధి):– అనకాపల్లి మండలం తుమ్మపాల గ్రామంలో గత రెండు రోజులు గా కురుస్తున్న భారీ వర్షాలు కు ఇందిరానగర్ రెల్లి వీధిలో బంగారు రాము కు చెందిన పెంకుటిల్లుపై వర్షాలుకు పెంకిలన్నీ నానిపోయి ఇల్లు కూలిపోయింది. అదృవశాత్తు ఇంటి లో ఎవరు లేని సమయం లో పెంకులు కూలీ పడి ఇల్లు కూలిపోయింది. దీనితో ఇంటిలో ఉన్న సామాగ్రి అంతా ధ్వంస అయింది. అనుకోని విదంగా హటాత్తు గా జరిగిన ఈ సంఘటన తో కుటుంబ సభ్యులు ఉలికి పడి విచారం లో మునిగిపోయారు. అసలే అంతంతా మాత్రంగా కూలీ పనులు పై ఆధారపడి జీవిస్తున్న కుటుంబానికి ఆశ్రయమైన ఇల్లు కూలిపోవడం తో అనేక ఇబ్బందులు తో మనస్తపం చెందుతున్నారు. జరిగిన ఈ నష్టానికి ప్రభుత్వ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే తమ కు జరిగిన నష్టాన్ని పరిశీలించి ఆదుకొని ప్రభుత్వ సహాయం అందించాలని బంగారు రాము విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఐదవ వార్డ్లో 'ఇది మంచి ప్రభుత్వం'

**వార్డులో ఇంటింటికి వెళ్లి వందరోజు పాలన గురించి వివరించి కరపత్రాలు పంపిణీ**

**ప్రజాస్పందన తెలుసుకుంటున్న కార్పొరేటర్ మొల్లి హేమలత**




మధురవాడ సెప్టెంబరు 27మనం న్యూస్: రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తయిన సందర్భంగ.... ఇప్పటివరకు, జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజా స్పందన కొరకు 'ఇది మంచి ప్రభుత్వం' పేరుతో, వారం రోజుల కార్యక్రమములో, ఆఖరి రోజు కార్యక్రమంలొ భాగంగా భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జీవీఎంసీ 5 వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత ఆధ్వర్యంలో జోన్ 2 జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలం అధ్యక్షతన కూటమి నేతలు, సచివాలయం సిబ్బంది, డ్వాక్రా సభ్యులతో సంయుక్తంగా వంద రోజులలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గూర్చి, మధురవాడ,వైస్సార్ కాలనీలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు.అదేవిధంగా ప్రజల స్పందనను అడిగి తెలుసుకోన్నారు. వంద రోజులలో కూటమి ప్రభుత్వం చేసినటువంటి కార్యక్రమాల విషయాలలో ప్రజలు సంతృప్తి వ్యక్తపరిచారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కరపత్రాల రూపంలో ఇంటింటికి అందచేశారు అదేవిధంగా ఇది మంచి ప్రభుత్వం అనేటువంటి స్టిక్కర్ల లను ఇంటింటికి అతికించారు.ఈ కార్యక్రమంలో జోన్ –2 జీవీఎంసీ జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలం, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు ఏపీడీ ఎన్ గంగాధర్,సి ఒ ఆదినారాయణ రెడ్డి,మాజీ కార్పొరేటర్ మన్యాల సోంబాబు, టిడిపి 5వ వార్డు అధ్యక్షులు ఎన్ వి సత్యనారాయణ, 5 వార్డు జనసేన అధ్యక్షులు దేవర శివ, సెక్రటరీ ఈగల రవి, యువత అధ్యక్షులు కొండపు రాజు, వార్డు యువత సెక్రటరీ మొకర రవికుమార్, సీనియర్ నాయకులు ఓలేటి శ్రావణ్, జనసేన ఉపాధ్యక్షుడు దారపు సూరిబాబు,సెక్రటరీ ఈశ్వర్ రావు ,వైయస్సార్ కాలనీ నాయకులు నూకరాజు , హరికృష్ణ, వెంకటేష్, మోహన్, ఇమ్మంది రాజు,విష్ణు, వాసు, ప్రమీలదేవి, గీత, కటారి సురేష్, మాధవ, శివ, బత్తిని శివ, కార్యకర్తలు, నాయకులు , ఆర్పీలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం చేసింది గోరంత చెప్పుకునేది కొండంత

**వైసిపి మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు**



ముంచంగిపుట్టు సెప్టెంబర్ 26 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేసింది గోరంత చెప్పుకునేది కొండంత అన్న రీతిలో ఉందని ముంచంగిపుట్టు వైసిపి మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు అన్నారు. ఈ సందర్భంగా ముంచంగిపుట్టు వైసిపి కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన ఇది మంచి ప్రభుత్వం అంటూ గ్రామాల్లో వెళ్లి ప్రజలకు మభ్యపెట్టే కార్యక్రమం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో చేసింది ఏమీ లేదంటూ ప్రజలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఆనాడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను స్థాపించి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు వాలంటరీ వ్యవస్థ ద్వారా ఇంటింటికీ తలుపు తట్టి అందించారని, కానీ నేడు ఈ కూటమి ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా కాలం గడుపుతుందని అన్నారు. పాఠశాలలు తెరిచి నేటికీ మూడు నెలలు గడుస్తున్న తల్లికి వందనం లేదు, రైతులకు పెట్టుబడి సాయం కింద 20000 ఇస్తామన్న కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని, మహిళలకు 1500, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఈ హామీలన్నీ ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## పర్యాటకులకు నేడు ఉచిత ప్రవేశం

విశాఖపట్నం సెప్టెంబరు 27మనం న్యూస్: విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ వారు శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా వివింఆర్డిఎ ఆధీనంలో వున్న పలు పర్యాటక ప్రాంతాలలో ఉచిత ప్రవేశము ఉంటుందని వివింఆర్డిఎ మెట్రోపాలిటన్ కమీషనర్ కె ఎస్ విశ్వనాథన్ తెలియజేసారు.శుక్రవారం ఒక్కరోజే డా. వై.యస్.ఆర్.సెంట్రల్ పార్కు, కైలాసగిరి, తెలుగు మ్యూజియం, సబ్ మెరైన్ మ్యూజియం, టి.యు–142, సీ– హరియర్ మ్యూజియం మొదలగు సందర్శన స్థలాల్లో సందర్శకులకు ఉచిత ప్రవేశము ఉంటుందని తెలియజేసారు.



## కొత్తూరులో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం

అనంతగిరి, సెప్టెంబర్ 26 : మనంన్యూస్ మండలంలోని కొత్తూరు పంచాయతీలో గ్రామపంచాయతీ సర్పంచ్ సార సీతయ్య,కార్యదర్శి వరలక్ష్మి, ఉమ్మడి కూటమి సభ్యులు, గ్రామ సచివాల సిబ్బంది ఆధ్వర్యంలో "ఇది మంచి ప్రభుత్వం "కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అరుకు లీగల్ సెల్ అధ్యక్షులు జీకే రత్నరాజ్, అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అంటిపర్తి బుచ్చిబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ లీగల్ సేల్ అధ్యక్షులు మాట్లాడుతూ వందరోజుల కూటమి ప్రభుత్వ పరిపాలనలో నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు.పెన్షన్ పెంపు,అన్న క్యాంటీన్లునిర్వహణ, మెగా ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ, ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన ఒకటో తారీఖున జీతాలు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, వరద బాధిత ప్రాంతాలలో సహాయక చర్యలు ఇలా ఈ 100 రోజుల పరిపాలనలో అనేకమైన మంచి మంచి కార్యక్రమాలలో కూటమి ప్రభుత్వ పరిపాలన బాగుందని అందుకే మంచి ప్రభుత్వం అయిందని కొనియాడారు. అనంతరం పలువురు వక్తలు వంద రోజులలో ప్రభుత్వం చేపట్టిన విజయలపై ప్రశంసలు కురిపించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అంటించి గ్రామస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ అవగాహనపరిచారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఆర్డబ్ల్యూఎస్ జే ఈ గౌతమ్, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తేడాబారికి ఆనంద్, ఉప సర్పంచ్ నరేంద్ర, గుజ్జల రామ నాయుడు పొండోయి జగన్ బాబు, గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టోకూరు పంచాయితీ:టోకూరు గ్రామపంచాయితీ సర్పంచ్ కిల్లో మొసియా ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం గురువారం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మొసియా కార్యదర్శి లావణ్య ఎన్డిఏ కూటమి నాయకులు మాజీ సర్పంచ్ సార దొన్ను మండల ఉపాధ్యక్షులు సమర్ది దొన్ను ఎస్ సోము మాజీ సర్పంచ్ సోమ సీనియర్ నాయుకులు చంద్రరావు కృష్ణ కళరాజు ఎస్టీ సెల్ కార్యదర్శి కళారాజు అప్పలస్వామి సచివాలయం సిబ్బంది తెలుగుదేశం కార్యకర్తలు ప్రజలు పాల్గొని గడప గడపకు వెళ్లి ప్రభుత్వం 100రోజుల్లో అమలు చేసిన పథకాలగూర్చి వివరిస్తూ స్టిక్కర్ను గోడపై అతికిస్తూ నినాద్దాలు చేసారు.